# దొంగతనం

## — వేదాంతం జగన్నాథ

తలుపు తీసిన సుశీలతో మాట్లాడకుండానే లోపలికి ప్రవేశించి నా మంచం దగ్గరికి వెళ్ళాను — నా పక్కపై, గీత గాఢ నిద్రలో మునిగి పోయింది. గీతకి నా దగ్గర తల్లికన్న చనువు ఎక్కువ. దాన్ని చక్కని క్రమశిక్షణతో పెంచాలని నా తాపత్రయం. గానికి తోడు అది, ఇలా చెపితే అలా ఒప్పచెప్పేది. నాలుగేళ్ళకే అది తెలుగు గుణింతాలు ఇంగ్లీషు అక్షరాల ఒంపులు అంకెల పరిచాయాల్ని పసికట్టేసింది.

"ఈ రోజు ఇంత ఆలస్యంగా వచ్చారేం? భోజనం చేద్దురు గాని లేండి"

అంది సుశీల.

"నాకు ఆకలిగా లేదు నీవు భోంచేయి సుశీలా" అని నేను వాల్చి గీతని నా వైపెకి మరల్చుకున్నాను. అది వెంటనే తన చెయ్యిని నా మెడపై వేసి దగ్గరకు ఆ నిద్రలోనే జరిగింది. నేనూ దానిపై చెయ్యి వేసి దగ్గరకు లాక్కొని దాని నొసటి చెమట బిందువులను మెల్లిగా తుడిచాను - మసక చీకట్లో కూడా మెల్లగా మెరొస్తున్నది నా గీత మెల్లిగా వీపు నిమరాను.

ఉదయం నేను గీతను కొట్టిన తాలూకు బొబ్బలు చేతులకు తగిలాయి. వీపుపైకొట్టిన దెబ్బలకన్న అరచేతులపై, కాళ్ళపై కొట్టిన దెబ్బలు ఘోరంగా కనపడ్డాయి. తనేనా కొట్టింది. అవును నేనే ఆ దుర్మార్గుణ్ణి పల్లెత్తు మాటకూడా తాను ఇంతవరకు గీతను అనలేదు. ఈ నాలుగేళ్ళలో తాను రెండవసారి ఇంత కఠువుగా ప్రవర్తించడం మొదటిసారి గీతను కొట్టినప్పుడు దానికి మూడున్నర సంవత్సరాలు

ఆ దినం సాయంత్రం ఆఫీసు నుండి ఇంటికి వస్తూనే సుశీల చెప్పింది తనకు "చూశారా మీ ముద్దుల కూతురు ఏం చేసిందో" అని "ఆఁ ఏం చేసింది" అన్నాను "కూరగాయల అమ్మి ఇచ్చిన చిల్లర డబ్బులు అలా పాల గూటిలో పెట్టాను - అందులోని ఓ పావలా, నేను మధ్యాహ్నం నిద్రపోను చూచి, తీసుకెళ్ళి చాక్లెటు కొనుక్కొని అక్కడేతిని ఏర్పడకుండా ఇంటికి తిరిగొచ్చింది. . నేను తిరిగి చూద్దును గదా ఆ పావలా లేదు. మనింట్లో ఎవరున్నారు కనుక అడగ దానికి గీతని పిలిచి అడిగాను- ముందు ఒప్పుకోక పోయిన, బుజ్జగించేసరికి మెల్లిగా చెప్పేసింది తానే తిన్నానని. సరే మీ గారాల పట్టిని నేనెందుకు హింసించటం అని ఆ కేసు మీకే అప్పగించేస్తున్నాను, కాబోయే మీ ఆదర్శ పుత్రికకు మీరే సన్మానము చెయండి" అని మెల్లిగా జారుకుంది.

నేను ఒక్కసారే బిత్తర పోయినాను - ఎలా పెంచుదామనుకున్నా ! నా గీత ఎలా తయారవుతోంది. - నా రాకని గమనించని గీత పెరట్లో ప్రక్కింటి పాపతో ఆడుకుంటోంది. గబగబా వెళ్ళి చింతకొమ్మనొకదానిని విరిచి టప టప పది, పన్నెండు అంటించాను ఆ సమయంలో నేనెంత అవివేకుణ్ణయినానో ఎవ్వరూ చెప్పలేరు—గీతకు ఏడ్వడానికి కూడా ఛాన్సులేనందున మూర్ఛపోయింది. ఇదంతా క్షణంలో ఐపోయింది. ఈ శబ్దంవిని సుశీల పరుగెత్తుకొచ్చింది —

"ఏమిటి ఇలా పశువులా మారి పోయినారు. ఏంచేసిందని — వెధవ పావలా డబ్బులకు నా బిడ్డను చంపుదామనుకుంటున్నారా అయ్యో తల్లీ ! నేనెంతపనిచేశానే ! ఏదో పిల్లని మందలిస్తారనుకుంటే ఇంత భయానకమా !" అని విలపించింది.

ఆరాత్రి చాలా ఆలస్యంగా ఇంటికొచ్చాను. శరీరం జ్వరం వేడితో, మసులుతోంది. చిప్పచిప్పగా కలవరింతలు — తెల్లారి అది లేవకముందే వెళ్ళి బొమ్మలు — బిస్కట్లు — పండ్లు కొని తెచ్చాను — 9 గం॥లకు మెళ్కువ వచ్చింది —

ఎదురుగా నేను తెచ్చిన వస్తువులన్నీ దాని ప్రక్కనపెట్టేను. ప్రేమగా అన్నింటిని తీసుకొంది ఆహా! పిల్లల్లో ఎంత వైచిత్ర్యం మెల్లగా అడుగులు వేస్తూ చిరునవ్వుతో దాని దగ్గరకి వెళ్ళాను ఎత్తుకుందామని. ఒక్కసారి కెంపేలు పడిపోయింది "అమ్మా! గీత నా తల్లి రావే కొట్టనమ్మా ఇదిగో చూడు ఇవన్నీ నీకే" అంటూ మెల్లగా దగ్గరికి తీసుకున్నాను దాని ముఖం లోకి చూడలేక ప్రక్కకు మరలి కన్నీరు గార్చాను.

ఇంతలో సుశీల రావడం విని తుడుచుకున్నాను. ఆ సంఘటన తర్వాత అది మరెప్పుడు అల్లాంటి పని చేయలేదు ఎన్నో సారు దానికి అందుబాటులో చిల్లర డబ్బులు ఉంచి చూసేవాణ్ని కాని అది ఆ డబ్బులను చూచి వెంటనే "నాన్నగారూ! నాన్నగారూ ఇదిగో" అంటూ నాకైనా లేక సుశీలకైనా ఇచ్చేది. భేష్ నా తల్లికి అర్థమైంది. ఇంక ఫర్వాలేదు అనుకున్నాను. నన్ను ఈ ఉదయం జరిగిన సంఘటన హతాశుణ్ణి చేసింది.

ఉదయం మా బావమరది చాలా కాలం తర్వాత వచ్చాడు. భోజనాలయిం తర్వాత అయన్ని "కాస్తా విశ్రాంతి తీసుకో 4 గం॥ల వరకు" అని చెప్పి ఆఫీసులో చిన్న పనుండి వెళ్ళి సాయంత్రం ఐదు గంటలకు తిరిగొచ్చాను. ఆదివారమైనా చెయ్యదలచుకుంటే కావలసినంత పని. మా ఆఫీసులో. నేను వచ్చేసరికి మా బావమరది ప్రయాణానికి సిద్ధమై నా రాకకై ఎదురుచూస్తున్నాడు. "ఏమిటోయ్ అప్పుడే ప్రయాణం. రేపు వెళ్ళవచ్చుగానీ ఏం అంత తొందర" అన్నాను

"అవును బావా చాలా అర్జంటు పని రేపు తిరిగొస్తాగా ఈ సాయంత్రం దాటితే మళ్ళీ వాడు చిక్కడు" అన్నాడు.

"సరే నీ ఇష్టం నీ వెళ్లి ఇష్టం మధ్య నాదేముంది" అన్నాను.

"నో. నో. బావా నిన్ను బలవంతం చేయను. వస్తాగా మళ్ళీ." అన్నాడు.

అది సరేగాని బావా నేను ఇంట్లోకి వచ్చేప్పుడు నా జేబులో ఓ ఐదు రూపాయలనోటు కొంత చిల్లర ఉండింది తిరాళ్ళప్పుడు బట్టలు వేసుకున్నప్పుడు చూస్తే ఐదు రూపాయల నోటు కనపడటంలేదు. మధ్యలో నేనేం కొనలేదు కూడా. పోతే పోనీలేగాని బావా ప్రస్తుతం అవసరం తప్పదు. ఓ ఐదు ఇచ్చేసెయ్ రేపు రిటర్ను చేస్తాను చెల్లెను అడుగుదామంటే ఫైనాన్స్ అంతా నీ దగ్గిరాయె" అన్నాడు.

వెంటనే నా మనస్సు గీతను వెదక సాగింది. అతనడిగిన ఐదు ఇచ్చేసి అతన్ని పంపించేసి గీత కొరకు వెదికితే అది దొరకలేదు. సుశీల నడిగితే ఏమో ఎక్కడ పోయిందో తనకి తెలియదంది "మెల్లిగా అడగండి దాన్ని ఏమనకండి నాపై ఒట్టే" అనిమాత్రం అనగలిగింది." అంటే సుశీలకు కూడా గీత తీసిందని అనుమానం ఉన్నమాట.

మా బావమరిది వెళ్ళి గంట దాటింది. ఐనా గీత రాలేదు. చీకటి పడుతుండగా మెల్లిగా వచ్చింది. ఏ దుకాణం వెనకో ఇచ్చి ఓ నాలుగు చాక్లెట్లు తీసుకుంటుంది. పాయగా, వాడు ఆ ఐదు రూపాయలు దక్కించుకొనుంటాడు. త్రోవకి వచ్చిందనుకొన్న నా గీతకి మళ్ళీ ఇదేం దుర్బుద్ధి ఇంత చిన్న వయసులో. కోపంతో ఊగిపోతున్నాను. చీకటి పడుతుండగా వచ్చింది హుషారుగా. వస్తూనే చెయ్యి పుచ్చుకొని పెరట్లోకి తీసుకెళ్ళాను - ఇష్టం వచ్చినట్టు బాదాను, అప్పం

అదిన సుశీలను తోసేసేవరికి వచ్చి విరుచుకు పడిపోయింది. గీత శరీరం నల్లగా కమిలిపోయింది. నేను ఇక వుండలేక బయటికెళ్ళిపోయినాను అలా బస్‌స్టాండు వైపు వెళ్ళాను ప్రశాంతత కొంకు ఫి ; ఏం. ఈ సంతతి యిలా తయారవుతుందేమిటి ? ఇంత చిన్న వయస్సులో పిల్లలు యిలా ఐతే రేపు వారి భవిష్యత్తు ? ఊహించలేకపోయాను. అలా వచ్చి పోయే బస్సులను చూస్తూ కూర్చున్నాను. అరే, మా బావమరిది యింకా యిక్కడే వున్నాడే ! "ఏమోయ్ ," అని కేకేశాను "ఓ" అంటూ నా దగ్గరికి వచ్చాడు. "ఏం, బస్సు దొరకలేదా ?" అన్నాను. "ఇలా వస్తున్నాను.... అలా వెళ్ళిపోయింది బావా," అన్నాడు. "అన్నట్టు ఏ వేళ వచ్చావు. కొంపతీసి ఏ ఐదురూపాయలు ఇవ్వననా" అని నవ్వుతూ ఒక చెత్తజోకు విసిరాడు.

"అదేం లేదోయ్ అలా టెంపుల్‌కి వచ్చాను" అదిగో బస్సు వస్తోందిఅంటూ నేను అతనితో స్టేజి వైపు కదిలాను - సీటు దొరికింది. కండక్టర్ ఐదు నిమిషాలలో టికెట్సు ఇచ్చి రైట్ కొట్టాడు ఇంతలో మాబావమరిది- ఇదిగో బావా మాట అన్నాడు! అతను కూర్చున్న కిటికీ వైపు కదిలాను

ప్రొద్దున నీతో అబద్ధం చెప్పాను బావా- దాచిపెట్టి పోలేను. నేను అసలు మీ ఇంటికి కొత్త చిల్లర డబ్బులతోనే వచ్చాను. నేను సిగరెట్టు పెట్టె కొనేటప్పుడు పారేసుకున్నమన్నాను తిరిగి వెనక్కి వెళ్ళి చూస్తే ఏ వెధవో కొట్టేశినట్టున్నాడు సుశీల నవ్వుతుందని చిన్న అబద్ధం ఆడాను అన్నాడు. సుశీలకు చెప్పకేం ? అంటూనే వున్నాడు బస్సు కదిలింది.

గీత మెల్లిగా కదిలింది. నిజంగా నేనో లేక నా శరీరం కఠినంగా తాకేనో,

ఎన్ని దెబ్బలు కొట్టాను నా తల్లిని ఎంత దుర్మార్గుణ్ణి గీతని దగ్గరికి మళ్ళి తాక్కు-

# తల్లి పలుకులు

— కొనకళ్ళ తేజస్కుమారి

చిట్టి పలుకులు పలికే,
నా చిట్టి పాపా, రావె !
చిలకమ్మలను తెచ్చి—నేను ఇస్తాను ,
బోసినవ్వులు నవ్వే,
నా బంగారు తల్లీ, రావె !
బొమ్మలెన్నో నీకు-నేను కొని పెడతాను,
తప్పటడుగులు వేసే,
నా తల్లీ ! పరుగున రావె !
తలనిండా నీకు-పూలు నే పెడతాను !
ముద్దులొలికించే,
నా ముద్దుల మూటా, రావె,
గోరుముద్దలు నీకు—నేను తినిపిస్తాను ,
పలకా బలపం పట్టిన,
నా పసిడికొండా, రావె !
పాఠాలు నీకు నే-చక్కగా చెబుతాను !!

కొత్త బుక్కులు లేవని
కోపగించకే తల్లి,
నీవు కోరినవన్నీ
నేను నీకిస్తాను !

న్నాను ప్రేమగా కావిలించుకొని నిద్రలోనే నాన్నా, నాన్నా, అన్నది. నా కళ్ళు అశ్రుపూరితాలయినాయి మరింకా ఏడుకో లేదా అంది సుశీల.

"ఇంకా లేను" అని మెల్లగా కష్టంగా అనగలిగాను ఇంతకు గీత తనెందుకు దెబ్బలు తిందో దాని కారణం ఏమిటో బాగా తెలియదు కామోసు. "ఏం నాన్నలో వాళ్ళు అప్పుడప్పుడు కొడ్తుంటారు మనం ఏడుస్తుండాల" అనుకొంటోంది నాగీత. ★